విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, నవంబర్ 2023

ఓటరు జాబితాలో తప్పులు సరిదిద్దండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ముసాయిదా ఓటర్ జాబితాలో తప్పులు సరిచేయాలని డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు మండల టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో ఇరు పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్‌లెవెల్ ఆఫీసర్లు కలిసి ఓటర్ సర్వే నిర్వహించామన్నారు. అయితే చనిపోయిన ఓటర్లను, వివాహమై ఇతర ప్రాంతాలకు, శాశ్వతంగా తరలివెళ్లిన వారిని, డబుల్ ఎంట్రీ ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అయితే గత నెల 27న విడుదలైన కొత్త జాబితాలో తొలగింపులు లేకపోవడం దారుణమన్నారు. ఓటర్ సర్వే జరిగినా జాబితా అంతా తప్పులు తడకగా ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు భూమే వెంకటనారాయణ, వడ్డే నాగేంద్ర, మాజీ సర్పంచ్ బాలా నాయక్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

బెంగళూరు- బీజాపూర్‌కు రైలు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రాకపోకలకు వీలుగా రాయదుర్గం మీదుగా బెంగళూరు-బీజాపూర్‌ల నడుమ ప్రత్యేక రైలు సర్వీస్‌ను నడపనున్నట్లు నైరుతి రైల్వే హుబ్లీ చీఫ్ ప్యాసింజర్ ట్రాఫిక్ మేనేజర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 7 గంటలకు ప్రత్యేక రైలు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య టెర్మినల్ (బెంగళూరు) నుండి బయలుదేరి తుమకూరు, బీరూరు, అరసికేరే, చిక్క జాజురీరు, చిత్రదుర్గ, రాయ దుర్గం, బళ్ళారి కంటోన్మెంట్, తోరనగల్లు, హెూసపేట, మునిరాబాద్, కొప్పల్, గదగ్, హెూలే ఆలూరు, బాదామి, బాగలకోట్, ఆలమట్టి మీదుగా బీజాపూర్‌కు 11వ తేదీ ఉదయం 10:55 గంటలకు చేరుతుందని పేర్కొన్నారు. ఇదే రైలు తిరిగి 14వ తేదీ సాయంత్రం 4:40 గంటలకు వెనక్కు బయలుదేరుతుందని చెప్పారు.

మృతుని కుటుంబానికి సానుభూతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం వైసీపీ పార్టీ కుటుంబ సభ్యులు నల్లభండ్ల వంద్రప్ప, నాగయ్య తల్లి అంజినమ్మ శుక్రవారం ఉదయం తుదిశ్వాస వీడిచి స్వర్గస్తులైయారు. విషయం తెలుసుకొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కాపు రామచంద్రరెడ్డి కోడలు అలేఖ్య రెడ్డి మృతిదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ కన్వీనర్. వన్నూరు స్వామి, జిల్లా ఉప అధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్ పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యుత్తు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని.. కళాశాల ప్రిన్సిపాల బోధన సిబ్బంది ఎంపీ తలారి రంగయ్యను ఎమ్మెల్సీ శివ రామిరెడ్డిని కోరడంతో వారు వెంటనే పాఠశాలను సందర్శించి పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి ఎంపీ నిధుల నుంచి రూ.5 లక్షలను మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు మంజూరు చేసిన ఎంపీ రంగయ్యకు, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ శివ రామిరెడ్డికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, బోధన సిబ్బంది విద్యార్థులు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు.

శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్‌ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ..ఆసుపత్రి,కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గాడ్స్ చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారని వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం,549 ప్రకారం 16 వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా పూర్తిగా అమలుచేయటం లేదన్నారు. శానిటేషన్ కార్మికులకు ఈపి ఎఫ్, ఈఎస్ఐ పోను రూ.11,200 వేతనం ఇస్తున్నారని, సెక్యూరిటీ గాడ్స్‌కు ఈపి ఎఫ్, ఈఎస్ఐ పోను 9,400/- వేతనం ఇస్తున్నారు.. ఈపిఎఫ్ సరిగా జమచేయడం లేదన్నారు. ఈఎస్ఐ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టర్లకు కమీషన్లు లేకుండా రాష్ట్రంలోని అన్ని డిపార్టుమెంట్లలోని అవుట్‌సోర్సింగ్ కార్మికులను, ఉద్యోగులను అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్(ఆప్కాస్)లోకి చేరుస్తామని చెప్పిన ప్రభుత్వం శానిటేషన్,సెక్యూరిటీని మాత్రం చేర్చలేదన్నారు. మూడు నెలల వేతనాలు బకాయి ఉండటంతో కార్మికుల కుటుంబ పోషణ జరగక ఇబ్బంది పడుతున్నారని ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోవిడ్‌లో పని చేసిన 20 మంది సెక్యూరిటీ గాడ్స్‌కు వేతనం ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.వెంకటేషులు, నారప్ప, లక్ష్మి, పెద్దన్న, పామిద పాల్గొన్నారు.

అధిక ఫీజులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పదవ తరగతి విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజు వసూలు చేస్తున్నారని అలాంటి పాఠశాలలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ అనుబంధ విద్యార్థి సంఘం టిఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు ప్యారం భరత్ చౌదరి శుక్రవారం ఉరవకొండ మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.125 ల ఫీజు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యం రూ.800 వరకు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాలలను గుర్తించి అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు ధనరాజు పాల్గొన్నారు.

కరువును పోగొట్టి పేదల కన్నీరు తుడవండి..

సచివాలయాల వద్ద వినూత్న నిరసనలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలో కరువును పారద్రోలి పేద ప్రజల ఆకలి తీర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆపార్టీ కార్యవర్గ సభ్యుడు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగదీష్ సహా జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు పూర్తిగా ఎండిపోవడంతో ఈ ఏడాది కరవు తీవ్రంగా ఉందని ఏకరువు పెట్టారు.ఆ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 4 వందల మండలాల్లో కరవు తాండవిస్తోందని ఇటీవల సీపీఐ రాష్ట్ర సమితి పర్యటనతో రుజువైందని స్పష్టం చేశారు.ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేసిందని గుర్తు చేశారు.దీంతో జిల్లాలో 31 మండలాలు ఉండగా 28 మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 8,9,10 తేదీల్లో గ్రామ వార్డు సచివాలయాల ఎదుట గంజి త్రాగుతూ నిరసనలు చేపడుతామని అనంతరం 16,17 తేదీల్లో మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని పాలక ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప,రాజారెడ్డి, కార్యవర్గ సభ్యులు గోవిందు,నారాయణ స్వామి, శ్రీరాములు, రామక్రిష్ణ, రంగయ్య, రమణ, నాగర్జున, మల్లికార్జున, వీరభద్ర స్వామి,పద్మావతి, సంతోష్ కుమార్, కుళ్ళాయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సమస్యలు ఎంప్లాయీస్ పరిష్కరించండి

ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం) దశల వారి ఆందోళనలో భాగంగా శుక్రవారం రెండు గంటల పాటు ప్రభుత్వ సర్వజన హాస్పిటల్లో సెక్యూరిటీ గార్డ్స్, శానిటేషన్,పెస్ట్ కంట్రోల్ కార్మికులు ప్రభుత్వ సర్వజన హాస్పిటల్,మెడికల్ కాలేజ్,సూపర్ స్పెషాలిటీ లలో నిరసనలు తెలిపారు. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎ.మల్లికార్జున,నగర కార్యదర్శి ప్రధాన క్రిష్ణుడు(మెడికల్ కాలేజ్)ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు హాజరై (సూపర్ స్పెషాలిటీ) మాట్లాడుతూ తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని పిఎఫ్ మరియు ఈఎస్ఐలు సక్రమంగా జమ చెయ్యాలి, ప్రతినెల 5వ తేదీ లోపల వేతనాలు సక్రమంగా జమ చేయాలి, వేతనాలతో కూడిన 8 పండగ సెలవులు, 15 ఆర్థిక సెలవులు అమలు చేయాలి, జీవో నెంబర్ 549 ప్రకారం శానిటేషన్ పెస్ట్ కంట్రోల్ వారికి 16 వేల రూపాయలు వేతనాలు చెల్లించాలి, జీవో నెంబర్ 43 ప్రకారం సెక్యూరిటీ సిబ్బందికి 12, 688 రూపాయల వేతనము చెల్లించాలి, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులకి, కలెక్టర్, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనికీ విన్నవించుకున్న పరిష్కారం చూపలేదన్నారు. తక్షణమే పరిష్కారం చూపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి డి మనోహర్, కార్యదర్శిలు శివయ్య, లక్ష్మీ, వన్నూరు, అంజలి కుమారి, అంజలి దేవి పాల్గొన్నారు.

డిసెంబర్ చివరి వరకు సాగునీరివ్వండి

మంత్రులు అంబటి, పెద్దిరెడ్డికి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో హెచ్ఎల్సీ, జిబిసిల కింద వేల ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేసారని, హెచ్ఎల్సీకి 10న నీరు నిలిపివేస్తున్న నేపథ్యంలో ఆ పంటలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంబటి రాంబాబు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలను జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో వారిని కలిసి రైతు సమస్యలపై చర్చించారు హెచ్ఎల్సీకి ఈ నెల 10వ తేదీన నీరు నిలిపివేస్తున్న తరుణంలో హెచ్ఎల్సీ, జీబిసిల కింద వేలాది ఎకరాల్లో సాగైన వరి, పత్తి, మిరప వంటి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని వెంటనే ఆ పంటలను కాపాడాలని కోరారు. తుంగభద్ర నుంచి ఆదనపు నీటిని తేవాలని అది కుదరని పక్షంలో ఆఫ్ అండ్ ఆన్ పద్ధతిలో డిసెంబర్ ఆఖరు వరకు నీటిని విడుదల చేయించాలని కోరారు. హంద్రీనీవా నీరు ఉరవకొండ నియోజకవర్గం మీదుగా వెళుతున్నందన ఆ నీటిని హెచ్ఎల్సీకి మళ్లించి పంటలు కాపాడాలన్నారు. అనంతపురం జిల్లా అంతటికీ త్రాగునీరు అందించేది పిఎబిఆర్ జలాశయం ఒక్కటేనని ఈ సారి వర్షాభావ, ఇతర పరిస్థితుల వల్ల నీటి నిల్వ తక్కువగా ఉండటంతో వేసవి నాటికి జిల్లాలో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున హంద్రీనీవా నుంచి అదనంగా నీటిని పిఎబిఆర్ కు తరలించి కనీసం నాలుగు టీఎంసీల నీటిని నిల్వ చేయాలని కోరారు.

సంస్కృతి మూల పరిరక్షణే ధ్యేయం

- 4, 5వ తేదీల్లో తల్లి గొప్పతనంపై ప్రవచనాలు
- ప్రవచన సార్వభౌమ డా.చాగంటి కోటేశ్వరరావు ..

మాట్లాడుతున్న చాగంటి కోటేశ్వరరావు

విశాలాంధ్ర- జెఎన్‌టియుఏ: సంస్కృతి మూల పరిరక్షణ ధర్మవర్ధని సంస్థతో సమాజంలో పిల్లల నుండి పెద్దల వరకు శాంతి భద్రత, ప్రశాంత జీవనం సాగించేందుకు ధర్మ ప్రచారాన్ని చేస్తున్నట్లు ప్రవచన సార్వభౌమ డా.చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయం వసతి గృహంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోమాత, జనక మాత, లోకమాత, భూమాత నలుగురు అమ్మలతో ఉన్న విశిష్టత, అను బంధం, మనిషి సంస్కృతి పెంచుకొని ప్రశాంత జీవన ప్రమాణాలను, కుటుంబ విలువలను పెంచుకొని అభ్యు దయంలో ప్రయాణించడానికి రెండు రోజులు పాటు జేఎన్టీయూ కళాశాల మైదానంలో నవంబర్ 4, 5 రెండు రోజులపాటు ప్రవచనాలు, తల్లి గొప్పతనాన్ని వివరించే విధంగా మాతృపూజ చేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక భావనలతో సమాజంలో విలువలను నింపేందుకు నిస్వార్థ సేవతో ఈ కార్యక్రమం చేస్తున్నారు తెలిపారు. అనంతరం ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, డా.మమత, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్‌వి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ అరుణక్రాంతి, డైరెక్టర్లు, డాక్టర్ ఓం ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు.

పార్టీలకతీతంగా విధులు నిర్వర్తించాలి..

విశాలాంధ్ర-రాప్తాడు:

ప్రభుత్వం అప్పగించిన ప్రజలను పార్టీలకతీతంగా సమర్థవంతంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అనంతపురం రూరల్ డిఎస్పి వెంకట శివారెడ్డి సూచించారు. శుక్రవారం రాప్తాడు పోలీసుస్టేషన్లను తనిఖీ చేశారు. ఆయన సందర్శించారు. స్టేషన్‌లో నిర్వహించే వివిధ క్రైమ్ రికార్డులను, సిడి ఫైల్స్‌ను పరిశీలించారు. నేరాల గురించి ఆరా తీశారు. సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. రౌడీలు, అనుమానితులు, పాత నేరస్తుల వివరాలపై ఆరా తీశారు. వారిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. దత్తత గ్రామాలను వారానికి ఒకసారి సందర్శించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యంతాగితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్సై పివై ఆంజనేయులు, ఏఎస్సైలు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అమ్మ సంస్థ చేయూత

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని హమాలి కాలనీలో పేదరికంతో రోడ్డున పడిన ఓ అభాగ్య కుటుంబానికి అమ్మ సంస్థ అండగా నిలిచి మానవత్వం చాటుకుంది. వీరన్న(43) బేల్దారి పని చేసుకుంటూ తన భార్య సావిత్రి, వారి పిల్లలు, జితేంద్ర హర్షిత, వీరేష్, తన ముసలి తల్లిని పోషిస్తున్నాయి. విధివక్రీకరించి వీరన్నఏడాది నుండి అనారోగ్యం బారినపడి మంచానికి పరిమితం కావడంతో తన పెద్ద కొడుకైన జితేంద్ర మండల కేంద్రంలో ఓ దినపత్రిక పేపర్ బాయ్‌గా పని చేసుకుంటూ కేవలం రూ.1300ల సంపాదనతో తన తండ్రికి మందులకు ఖర్చుచేసి ఒక పూట తినీతినక పస్తులు ఉంటూ బతుకు సాగిస్తున్న తరుణంలో యజమాని వీరన్న ఆరోగ్యం క్షీణించడంతో వారం క్రితం మృతి చెందాడు, ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో భార్య ముగ్గురు పిల్లలు ముసలి తల్లి అనాథలుగా మిగిలిపోవడంతో పాటు పిల్లల చదువులు నిలబడిపోయాయి. చివరికి కర్మకాండలు కూడా చేయలేని దుస్థితి. ఈ తరుణంలో అమ్మ సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి వారి ఇంటికి వెళ్లి కర్మకాండలకు సరిపోయే ఖర్చులతో పాటు రూ.40 వేల నగదు నిత్యా వసర సరుకులు, రూ.10 వేల రూపాయల కుట్టుమిషన్, పిల్లల చదువుల ఫీజులకు రూ.40 వేల నగదు అందజేశారు. తరిమెల రమణారెడ్డికి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేట్‌కు ధీటుగా వైద్య సేవలు..

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : ముఖ్యమంత్రి జగన్ పేదలకు విద్య, వైద్యం భారం అవ్వకూడదన్న సదుద్దేశంతో నాడు-నేడు కార్యక్రమాన్ని చేపట్టి కార్పొరేట్ వ్యవస్థలకు దీటుగా ప్రభుత్వబడులతో పాటు, వైద్యశాలలు అభివృద్ధి చేశారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అశోక్‌నగర్‌లో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' క్యాంప్‌ను సందర్శించారు. గతంలో దివంగత సీఎం వైయస్సార్ వైద్య, విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, అదే బాటలోనే ఆయన తనయుడు వైఎస్ జగన్ నడుస్తున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి రాష్ట్రన్ని దోచుకుంటే, జగన్మోహన్ రెడ్డి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి ప్రజల ముంగింటికే సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని వివరించారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, ఇషాక్, కమల్ భూషణ్, అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండండి ..

విశాలాంధ్ర-ఉరవకొండ: డెంగీ వ్యాధి నివారణపై ఉరవకొండ ఇందిరానగర్, రాంనగర్, డ్రైవర్స్ కాలనీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా నివారణ అధికారి డి.ఓబులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు వారు అవగాహన లేకుండా వ్యాధులను నిర్ధారిస్తున్నారని అలాంటి వారి పట్ల కూడా ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం తదితర వ్యాధులతో బాధపడుతుంటే తక్షణమే చికిత్స చేయించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా సహాయ అధికారి సత్యనారాయణ, ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, ఎంపీడీవో అమృతరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పాల్గొన్నారు.

8న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర -జె ఎన్ టి యుఏ: కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని నవంబర్ 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీలో బంద్‌కు పిలుపునిస్తూ.. గోడపత్రికలు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఏఐఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, ఎన్ఎస్‌యుఐ ఎనుముల ప్రసాదు విడుదల చేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ .. దేశంలో ప్రతి సం .. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎక్కడా కూడా ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదన్నారు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అదే నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ విద్యార్థి సంఘాల నాయకులు నారాయణ స్వామి,వంశీ,శివ, రవిప్రసాద్, గణేష్, మోహన్, చంద్రనాయక్, రాజు నాయక్ యుగేందర్, పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు తగవు..

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: మాజీ సీఎం చంద్రబాబుపై రాజకీయ కక్షతో సీఎం జగన్ అక్రమ కేసులు పెట్టించడం తగదని టీడీపీ క్లస్టర్ ఇంచార్జి గోపాల్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతపురంలోని రుద్రంపేట టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యతమైన బ్రాండ్లతో పాటు తక్కువ ధరలకు మద్యం విక్రమించడంపైన కూడా చంద్రబాబుపై ఒక కేసు, ఇసుకను ఉచితంగా ఇవ్వడంపై సీఐడీ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. వైసీపీ నాయకులకు పిచ్చి ముదిరిందని విమర్శించారు. ఈరోజు బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, స్పెషల్ స్టేటస్, ఆంధ్ర గోల్డ్, బ్లాక్ బస్టర్, బీరా అంటూ కొత్త బ్రాండ్లకు, కొత్త బాదుడుకు అనుమతులు ఇచ్చినందుకు వైసీపీ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు బోయపాటి బాలప్ప, నెట్టెం కొండయ్య ఉప్పర శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తిమ్మరాజు చెరుకూరి సుధాకర్, సిద్ధప్పనాయుడు పాల్గొన్నారు.

నోటీసులు లేకుండా కూల్చివేత దారుణం

విశాలాంధ్ర-పామిడి:

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో నవంబర్ 1వ తేదీ తెల్లవారుజామున తాహసిల్దార్ కార్యాలయం అధికారులు, 80 మంది పోలీస్ సిబ్బంది కలిసి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా 200 కుటుంబాల దళిత బుడగ జండాల గుడిసెలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సూర్య నారాయణరెడ్డి, కె.రహీం జిల్లా సమితి మెంబర్ శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించి విలేకరుల సమావేశం నిర్వహించారు. కల్లూరులోని సర్వే నంబర్ 165 లో 20 ఏళ్లుగా ఇల్లు గుడిసెలు నిర్మించుకున్నా ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వ కుండా అధికారులు జెసిబిలతో కూల్చివేయడం బాధాకరం అన్నారు. తక్షణ సహాయం కింద కుటుంబానికి రూ.20 లక్షల సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చౌడప్పశర్మ వలి, వన్నూర్ వలి, గపూర్. అస్లాం భాష, ఎర్రగుడి రాముడు పాల్గొన్నారు.

151 కంటే ఎక్కువ సంఖ్యలో సీట్లు గెలుస్తాం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విశాలాంధ్ర- రాప్తాడు: చంద్రబాబు అధికారంలో ఉన్నన్ని రోజులూ అన్ని వర్గాలను వంచించారని... సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఉప్పరపల్లి, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి కుటుంబం ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందిందని, మేలు చేసిన సీఎం జగన్‌కు మళ్లీ తమ మద్దతు ఇస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నాయని.. వచ్చే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో మంచి మెజార్టీతో గెలవడంతో పాటు రాష్ట్రంలో 151 కంటే మెరుగైన సంఖ్యలో సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కల్లూరు బాధితుల కోసం ఐక్య పోరాటం

విశాలాంధ్ర- అనంతపురం వైద్యం: గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో గుడిసెలు తొలగించిన పేదలందరికీ న్యాయం జరిగేంత వరకు ఐక్యంగా పోరాడుదామని అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పిలుపునిచ్చారు. కల్లూరు గ్రామంలో గుడిసెలు తొలగించిన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి సాకే శైలజానాథ్, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి సి.పెద్దన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నారాయణ స్వామి యాదవ్, మైనార్టీ సెల్ నాయకులు జెఎం.బాషా, ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఎసి అధ్యక్షులు సాకే శ్రీహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు, పుల్లప్ప, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ తదితరులు హాజరయ్యారు. గతంలో కల్లూరు గ్రామంలో దాదాపుగా ఉన్న ఇళ్ల స్థలాలన్నీ లక్ష్మీ నరసింహస్వామి దేవుని మాన్యం భూములేనని... పలుకుబడి ఉన్నవారందరూ ఇళ్లు ఆక్రమించుకున్నారన్నారు. వాళ్లను పట్టించుకోకుండా పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడం దారుణమన్నారు. వెళ్లిన సిపిఎం నాయకులపై సిఐ నరేంద్రరెడ్డి చేయిచేసుకోవడం హేయమైన చర్య అన్నారు. నేడు కలెక్టర్, ఎస్పీలను కలిసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు ఆదినారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు ప్రకాష్, గుడిసెలు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

నాణ్యతగా మధ్యాహ్న భోజనం అందించాలి

కలెక్టర్ ఎం.గౌతమి ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: మెనూ ప్రకారం నాణ్యతగా మధ్యాహ్న భోజనం అందించాలని కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం వజ్రకరూరు మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 6, 9 తరగతి విద్యార్థులకు జరుగుతున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వీస్ పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నాగరాజు, తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈవోలు తిమ్మప్ప, ఎర్రిస్వామి, హెడ్మాస్టర్ కృష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు భూమి పూజ..

విశాలాంధ్ర-రాయదుర్గం: పట్టణంలోని 21వ వార్డులోనీ మొలకమూర్ రోడ్డు లో ఉన్న 12వ సచివాలయ పరిధిలోని నర్సరీ కుంట వద్ద రూ.10 లక్షల తో డ్రైనేజీ పనులకు శుక్రవారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందిస్తున్నాడన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 21 వ వార్డు కౌన్సిలర్ డిష్ గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, అలీ భాష, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, వైసీపీ నాయకులు రామాంజనేయులు, ఎన్‌టి సిద్ధప్ప, ఆర్టి కాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గర్భిణులు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని వైద్యాధికారి మల్లేశ్వరి గర్భవతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో పౌష్టికాహార దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసుకుంటే కలిగే ప్రయోజనాలు, పరిసరాల పరిశుభ్రత, గర్భిణులు, బాలింతలకు ప్రతిఎలా టీకాలు, డెలివరీ తదితర అంశాలపై వివరించారు.

472 మందికి కంటి వెలుగు చికిత్స

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ.బి . దేవి శుక్రవారం కృష్ణమ రెడ్డి పల్లి గ్రామం, కురుగుంట పీహెచ్‌సీలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీచారు. వైద్య శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈరోజు జరిగిన 05 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో2657 మంది వైద్య సేవలు తీసుకోగా 472 మందిని వై ఎస్ఆర్ కంటి వెలుగు క్రింద వైద్యం తీసుకొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం క్రింద 14 మందికి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు పంపామని చెప్పారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, నవంబర్ 2023

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

- ప్రజా సమస్యలపై గళం విప్పని ప్రజాప్రతినిధులు...

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిషత్ కార్యాల యంలో గురువారం సర్వసభ్య సమావేశాన్ని మండల ఎంపిపి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం తూతూ మంత్రంగా ప్రజా సమస్యలపై గల్లం ఇప్పకుండా ప్రజా ప్రతినిధులు వెళ్లిపోయారు. ప్రజా సమస్యల పైన ఏ మాత్రం దృష్టి పెట్టకుండా వారి స్వార్థం కోసమే బిల్లుల కోసమే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తప్ప ప్రజల సమస్యల పైన చర్చించడానికి సమావేశం నిర్వహించలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పటికీ ఎన్ని సమావేశాలు నిర్వహించిన గ్రామాలలో ఒక్క సమస్య కూడా ప్రజాప్రతినిధులు అధికారులు పరిష్కరించలేకపోయారు అని విమర్శలు ఉన్నాయి. వివిధ గ్రామాలలో వివిధ సమస్యలతో ప్రజలు విలువలాడుతున్న అధికారులకు ప్రజాప్రతితులకు పట్టనట్లుగా అహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. డ్రైనేజీ తాగునీటి సిసి రోడ్లు వివిధ సమస్యలు ఉన్న పట్టించుకున్న పాపం లేదన్నారు. సర్వసభ్య సమావేశంపై సర్వోత్ర విమర్శలు కూడా ఉన్నాయి. ఈ సమావేశంలో ఏ సమస్యలు పరిష్కారం కావునరు అలాగే దిగుపల్లి తండాకు తాగునీటి సమస్య పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. ఎన్ని సమావేశాల్లో కోరిన మా సమస్య పరిష్కరించరా అని అధికారుల పైన ఆవేదానికి గురయ్యారు. అనంతరం కొంతమంది ప్రజాప్రతినిధులు సమావేశం జరుగుతుండగానే అసంతృప్తితో వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, కృష్ణ, ఎస్సై గంగాధర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్న కరువు

- వలసలు వెళుతున్నా పట్టించుకోని ప్రభుత్వం
- విపక్షాలపై ప్రజాసంఘాలపై నిర్బంధాలు.. అణచివేత
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్రంలో కరువు విలయ తాండం చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసు కోవడంలో విఫలం అయ్యాయని మాజీ ఎమ్మెల్యే సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్ విమర్శించారు. శుక్రవారం సాయి ఆరామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు బృందాలుగా విడిపోయి ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే గురువారం రాత్రి పుట్టపర్తికి చేరుకున్నా మన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కరువు విలయతాండం చేస్తుంటే ప్రభుత్వాలు పట్టించు కోలేదన్నారు. ఫలితంగా వేలాదిమంది నగరాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇటీవల బెంగళూరుకు వలస వెళు తున్న 13 మంది కూలీలు ప్రమాదవశాస్తూ మృతి చెందా రన్నారు. దీనినిబట్టి సత్యసాయి జిల్లాలో కరువు నెలకొందని అర్థం అవుతోందన్నారు. కరువు నివారణకు ఉపాధి హామీ పథకం కింద విస్తృతంగా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా విపక్షాలను, ప్రజా సంఘాలను ఎక్కడికక్కడ జగన్ ప్రభుత్వం నిర్బంధించడం అణచి వేయడం కక్ష సాధింపులు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే చంద్రబాబును అక్రమ కేసులో జైలు పాలు చేశారన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు వేలాది ఎకరాలు భూమిని కట్టబెడుతున్న ప్రభుత్వం పేదలు చిన్న గుడిసెలు వేసుకుంటే వాటిని కూడా నిర్దాక్ష ణ్యంగా కూల్చివేస్తున్నారన్నారు. అనంతపురం సమీపంలోని కల్లూరు, పెనుకొండ, చిలమత్తూరు తదితర ప్రాంతాలలో పేదల గుడిసెలను కూల్చివేశా రన్నారు. కేవలం బటన్ నొక్కి కేటాయించిన నిధులు తక్కు వని ప్రచారం మాత్రం ఎక్కువ అని ఆయన విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి మైనార్టీల, దళితుల పట్ల దాడులు చేస్తున్నా రన్నారు. కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ లక్షలాది కోట్లు రాయితీగా ప్రకటిస్తున్న కేంద్రం ఇటు కార్మికులకు అటు కర్షకులకు చేసింది ఏమీ లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. డీజల్, పెట్రోలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగు గంగ, పోలవరం తదితర ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు.

అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.. ఆశీర్వదించండి

కాంగ్రెస్ ముందడుగులో జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్

విశాలాంధ్ర-రొళ్ల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మడకశిర నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, మరొక్కసారి తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. మాజీ మంత్రి మాజీ ఏపీసీసీ అధ్యక్షులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రజలతో పార్టీ నాయకులతో కలిసి హెొట్టేబెట్ట కల్లురొప్పం కొత్తపాల్యం కే.పి తండా కొడగారిగుట్ట కాలనీ కొడగారిగుట్ట రోళ్ల కొండ హెచ్.ఎం పల్లి ఆవినకుంట గ్రామాలలో పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని నీలకంఠాపురం ఎన్.రఘువీరారెడ్డి నేతత్వంలో ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, సీసీ రోడ్లు, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, రేషన్ కార్డులు శ్రీరామిరెడ్డి తాగునీరు హంద్రి నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు అభయ హస్తం మహిళలకు పావలా వడ్డీకే రుణాలు మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు ఇతర అభివృద్ధిని ప్రజలకు వివరించారు. తొలుత హెొట్టేబెట్టా గ్రామంలో వెలిసిన మారమ్మ దేవాలయంలో పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం ఇస్తామని పార్టీ శ్రేణులు అభిమానులు పెద్దఎత్తున భరోసా కల్పించా రన్నారు. ముఖ్యంగా నా ప్రియతమ నాయకులు రఘువీరారెడ్డి త్వరలోనే అన్ని గ్రామాలలో పర్యటించి మడకశిర ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బి.ఎస్ మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గౌడప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్వర్ కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు డి.ఆర్ జ్యోతి, మాజీ ఎంపిటిసి సన్నదాసప్ప, మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు దాసేగౌడ్, లాయర్ శ్రీనివాస్, ముద్దప్ప, బల్లెకట్టప్ప, శ్రీరంగప్ప, అశ్వత్తరావు, నాగరాజు, జగన్నాథ్, రామకృష్ణారెడ్డి, గంగారామ్, రంగారెడ్డి, ఎన్.రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ఇసుకను ఉచితంగా ఇవ్వడమే చంద్రబాబు చేసిన నేరమా?

జగన్‌పై ధ్వజమెత్తిన సవిత ..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ లిక్కర్, ఇసుకలో అడ్డగోలుగా అవినీతి చేస్తున్నది సైకో జగన్‌రెడ్డి.. వైసీపీ నాయకులు వాళ్ళ బినామీ కాంట్రాక్టు సంస్థలకు ఇసుక టెండర్లు, మద్యం దుకాణాలను అనుమతులు, లీజ్ ఇస్తూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారని చెప్పారు. రూపాయ అవినీతి నిరూపించకుండా స్కిల్ దెవలప్మెంట్లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు.. జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ ఫైబర్ గ్రిడ్ ఇన్నర్ రింగ్ రోడ్ అంగళ్లు ఘటనపై కేసులు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారని అన్నారు. ప్రజాభిమానం కట్టలు తెంచుకుంటే ఎలా ఉంటుందో చూశారా14 గంటల ప్రయాణంలో అడుగడుగునా నీరాజనాలే పట్టారన్నారు. చరిత్రలో లేనివిధంగా జనం వచ్చారు. ఈ ప్రజాబిమానం ఓర్చుకోలేక ఓటమి భయంతో జగన్ మోహన్ రెడ్డి రోజుకొక అక్రమ కేసులు పెడుతున్నారని వైసిపి ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇసుకను ఉచితంగా ఉవ్వడమే చంద్రబాబు నాయుడు చేసిన నేరమా అని ప్రశ్నించారు.

సీఐ సుబ్రహ్మణ్యంపై చర్యలు తీసుకోండి..

విశాలాంధ్ర-పుట్టపర్తి: ధర్మవరం పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్పీ మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా మధు మాట్లాడుతూ సివిల్ పంచాయితీల్లో భారీగా లంచాలు తీసుకుంటున్నాడని, ఓ సర్వేయర్‌ను, భార్యను, స్టేషన్‌కు రమ్మని సిఐ వేధిస్తున్నాడన్నారు. ధర్మవరం పట్టణంలో పోలీసులు లంచాల కోసం సివిల్ పంచాయతీల్లో దూరి, కోర్టులో వాజ్యాలు జరుగుతున్న వాటిపై కూడా బాధితులని స్టేషన్‌కు పిలిపించి బెదిరించి సంతకాలు చేయాలని, గడువు దాటిన అగ్రిమెంట్లను అడ్డుపెట్టి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఓ సర్వేయర్ నెలరోజులుగా స్టేషన్‌కు రావాలంటూ రాకపోతే కేసులు పెడతామని బెదిరిస్తున్న 1టౌన్ సీఐ సుబ్రహ్మణ్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. శివానగర్‌కు చెందిన కైరున్నిషా అనే మహిళను స్టేషనకు పిలిపించి ఇల్లు అమ్మినట్లుగా సంత కాలు చేయాలని బెదరించారని డిఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సివిల్ పంచాయతీలపై విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, శీన, శివ బాధితులు పాల్గొన్నారు.

ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావు..

రైతులను మోసం చేశానని చెప్పేందుకేనా..!

జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్ష్యుడు గోనుంట్ల భూషన్

విశాలాంధ్ర-బత్తలపల్లి: ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులను మోసం చేశానని చెప్పేందుకే పుట్టపర్తికి వస్తున్నావా అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పం చుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన జగన్ ఇచ్చిన హామీలను మరిచి ఉమ్మడి జిల్లా ప్రజలను నవరత్నాల పేరిట మోసాలు చేస్తున్నారన్నారు. 14 నియోజకవర్గాలకు గాను 12 మంది ఎమ్మెల్యేలను ఇచ్చిన ప్రజలకు కుచ్చుటోపి పెట్టారన్నారు. ప్రతి రైతుకు పెట్టుబడి రాయితీ అందిస్తానని చెప్పి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం వర్షాలు లేక సాగు చేసిన పూర్తిగా ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన కర్షకుని ఆదుకోవాల్సింది పోయి కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం ఏమిటన్నారు. జిల్లాలో ఇద్దరు ఎంపీలు 12 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ కేవలం ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను కేసులు పెట్టి ఇరికించా లని చూస్తుండడం తప్ప అభివృద్ధి చేస్తామనే తపన ఎవ్వరికీ కూడా లేదన్నారు. మళ్లీ ఎప్పుడు పుట్టపర్తి జిల్లా పర్యటనని రావడం ఎందుకు.?ఏ మొఖం పెట్టుకొని జిల్లాకు వస్తున్నావు ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పి జిల్లాలోకి అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

విశాలాంధ్ర-కూడేరు: బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి ఎస్ శ్రీదేవి ఆదేశాల మేరకు, జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కూడేరు కేజీబీవీలోబాల్య వివాహాలు జరక్కుండా, బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఇంచార్జ్ డిసిపిఓ పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్స్, టెంపుల్స్ ముందు బాల్యవివాహాల నిషేధంపై హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయించాలని, ప్రతి సచివాలయ పరిధిలో బాల్యవివాహాలపై, మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 31,39 కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇంచార్జ్ డిసిపిఓ వెంకటేశ్వరి మాట్లాడుతూ మన జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహాలు జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలుశిక్ష లేదా రూ.లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామా నాయుడు, సూపర్వైజర్లు రాజేశ్వరి, ఝూన్సీ మహిళా పోలీసులు తెలిపారు.

సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా...

విశాలాంధ్ర-పుట్టపర్తి : రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లాఅండ్ ఆర్డర్, చెక్ పోస్టుల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ తదితర అంశాలపై రాబోయే ఎన్నికలకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, డిఆర్ఓ కొండయ్య, అడిషనల్ ఎస్పీ విష్ణు పాల్గొన్నారు. కలెక్టర్.. ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు, ఎన్నికల సమాగ్రి, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మ్యాపింగ్, సి విజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్ వివరించారు. మూడంచెల భద్రతా ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు స్టేట్ ఫోర్స్ నియామక ప్రణాళిక, స్ట్రాంగ్ రూం, రిసెప్షన్ సెంటర్ ప్రాంతాల్లో సెక్యూరిటీ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.

కరువు మండలంగా ప్రకటించాలి ..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : తీవ్ర అత్యల్ప వర్షపాతం అనావృష్టితో అప్పుల్లో కోరికపోయిన ఓడిసి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. రైతులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో ఓడిసి మండలానికి చోటు లేకపోవడం శోచనీయ మని సిపిఐ మండల సమితి అభిప్రాయపడింది. సిపిఐ నాయకులు శుక్రవారం ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ ఏడాది తగినన్ని వర్షాలు లేకపోవడంతో పూర్తిస్థాయిలో కరువు సంభవించిం దన్నారు. వర్షాలు పడకపోవడంతో రైతులకు పెట్టుబడులు భారమైయ్యా అన్నారు. మరి కొందరు రైతులు పెట్టుబడులు లేక పంటలు వేయలేని పరిస్థితులు అన్నారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి, జిల్లాస్థాయి అధికారులు కరువు పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతన్న ఆదుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కరువుతో పాడిపశువులు పశుగ్రాసానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. రైతులు పాడి పరిశ్రమ నువ్వు ఆదుకునేందుకు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, మహిళా సంఘం నాయకురాలు రత్నబాయి, అంజినప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

కడపలో స్టీల్ ప్లాంట్ సాధనకై ..
8న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని యన్‌జీఓ హెూమ్‌లో విద్యార్థి యువజన సంఘాలతో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్ర,యన్ యస్‌యూఐ జాతీయ సంయుక్త కార్యదర్శి సంపత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి నల్లజోడు పవన్ చంద్రశేఖర్, రెడ్డి జిల్లా ఉపాధ్య క్షులు నరసిం హమూర్తి, మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆత్మగౌరవాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. శనివారం చిత్తూరు సిటీలోని పలు విద్యాసంస్థలలో నవంబర్ 8 తేదీన జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ప్రచార సదస్సులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థి, యువ జన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దారుణం అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, సీఐటీయూ జిల్లా నాయకులు నరసింహులు, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గలు దేవ రాజ్, ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ నాయకులు వరుణ్, పవన్ గోపి, చంద్రశేఖర్, తరుణ్, నిహాల్, చిన్న, పవన్‌కుమార్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ముత్యాలప్ప, జాబివుల్లా, సీఐటీయూ నాయకులు రామకృష్ణ, బాబా పాల్గొన్నారు.

12న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు బి.జయసింహ, డి.నాగభూషణ పేర్కొ న్నారు. శుక్రవారం పట్టణంలోని సాంస్కృతిక మండలిలో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం రోటరీ క్లబ్బు ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు,జిల్లా అంధత్వ నివారణ సంస్థ- అనంతపురం వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిబిర దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ, కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం వీరి కుమారుడు గోరకాటి రఘునాథరెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. అర్హులైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి ఉచితంగా లెన్స్ అమర్చబడునని తెలిపారు. శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డు/ రేషన్ కార్డు/ ఓటర్ గుర్తింపు కార్డు ఏదేని ఒకటి ఉండాలని, మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెనని తెలిపారు. ఈ శిబిరంలో క్యాంపుచైర్మన్‌గా శీనివాసుల రెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సత్రశాల ప్రసన్నకుమార్, రామకృష్ణ, మనోహర్ గుప్తా, బందారు చలం, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలి...

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ శ్వేత,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి సి.చెన్నప్ప పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సిద్దయ్యగుట్టలో గల వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు 50 మంది గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ శ్వేత, సి చిన్నప్ప మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకొని, రక్తహీనత లేకుండా తగిన వైద్య చికిత్సలను తీసుకోవాలన్నారు. వ్యాక్సిన్లు, స్కానింగ్లు, చేయించుకోవాలన్నారు. కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్య పెరుగుదల గురించి కూడా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు పొందాలని తెలిపారు. దాతగా జింక చిన్నప్ప కుమారుడు సాయి కృష్ణ, భార్య భవానిల వివాహ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ మనోహర్ గుప్తా, కోశాధికారి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి మంజునాథ్ పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి..

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: నేడు తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయంగా రాజ్యాంగబద్ధంగా ఉన్నత పదవులను కల్పించిన ప్రభుత్వం తమదే అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 25 మంది మంత్రి ఉన్న మంత్రివర్గంలో 17 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చోటు కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నలుగురికి ఉపముఖ్యమంత్రులుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఎస్సీ మహిళను రాష్ట్ర హెూం శాఖ నియమించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు గాని, ఎస్టీకి గాని ఒక్క మంత్రి పదవి ఇచ్చిన పాపాన పోలేదని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 80 శాతం మంది ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు జనాభా ప్రాతిపదిక రాజ్యాంగ బద్దంగా పదవులు ఇచ్చామన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి మాత్రమే పదవులు ఇచ్చి మిగిలిన వారికి తీవ్ర అన్యాయం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. నేడు నియోజకవర్గంలో సైతం మున్సిపల్ చైర్పర్సన్‌గా ఇద్దరు బీసీ మహిళలకు అవకాశం కల్పించామని, తొగ ట వీర క్షత్రియ కార్పొరేషన్, కురుబ కార్పొరేషన్లతోపాటు అనేక పదవు లను బీసీలకు మాత్రమే అందించారని చెప్పారు. అందుకే వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి శనివారం సామాజిక సాధి కార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు భైమూతక రమణ, గజ్జల శివ 40 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జిలు, కన్వీనర్లు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన పల్లకి సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంతకళ చౌడేశ్వరి దేవాలయంలో శుక్రవారం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకం నిర్వహించారు. తదుపరి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గుడి చుట్టూ పల్లకీ సేవ నిర్వహించారు. మహిళలు అమ్మవారి పాటలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అభివృద్ధి అధ్యక్షుడు బంధనాథం రమణ, కోశాధికారి డివి వెంకటేశులు (చిట్టి), కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ బండి నాగరాజుపాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం:నేలకోట తండాకు చెందిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమాని దుర్గా నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సమాచారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు తెలవడంతో మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, తుంపర్తి పరమేష్, చిలకమ్మ సూర్యనారాయణ రెడ్డి, బోడగల గిరిధర్, రాప్తాటి రాములచే ఆ గ్రామానికి చేరుకొని, ఆ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే తరపున రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ప్రజలందరికీ ఆరోగ్యమే లక్ష్యం..

మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలందరికీ ఆరోగ్యమే మా లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ, వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలో శివానగర్, నేసే పేట సచివాలయంలో నిర్వహించబడిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వాళ్లు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహార ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈరోజు రెండు సచివాలయాల్లో648 మందికి ఉచిత వైద్య చికిత్సలతోపాటు మందులు పంపిణీ చేశామని చెప్పారు. అదేవిధంగా 220 మందికి కంటి వైద్య చికిత్సలను అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుండా చౌదయ్య, మున్సిపల్ ఆఫీస్ మేనేజర్ ఆనంద్ కుమార్, స్పెషల్ ఆఫీసర్లు ఆసిఫ్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ పాల్గొన్నారు.

పారదర్శకతతో పని చేయాలి..

ఎంపీడీవో సౌజన్యకుమారి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా, సచివాలయ ఉద్యోగస్తులు పారదర్శకతో తమ విధులను నిర్వర్తించాలని ఎంపీడీవో సౌజన్య కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని సీసీ కొత్తకోట సచివాలయాన్ని ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. వివిధ విభాగాలకు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ప్రతిరోజు సాయంత్రం మూడు గంటలకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి కుటుంబం చేత ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేయించి వారికి ఏ ఏ ఆరోగ్య సేవలు ఏ ఏ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయో? తెలుసుకునేలా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు మురళి, జయంతీ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలందరికీ న్యాయం చేస్తాం.. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు న్యాయం చేస్తామని ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. శుక్రవారం పోతుల నాగేపల్లి లో ఉపాధి కూలీలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొన్న దృష్ట్యా ఉపాధి హామీ పనులు తప్పక కల్పిస్తామని, త్వరలో కరువు మండలాలకి అదనంగా 50 రోజులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కాలువ పూడికతీత, చెక్ డాంలో పూడిక తొలగించడం, పశువుల తాగునీటి కోసం కాటిల్ పాండు త్రవ్వకం, తదితర పనులు లాంటివి అమృత్సరోవర్ పథకం కింద వర్తిస్తాయని తెలిపారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఓ వరం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద ప్రజలకు "ఉచిత ఉజ్వల పథకం" ఎంతగానో ఉపయోగ పడుతుందని డిస్టిక్ సప్లై ఆఫీసర్ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కోర్టు రోడ్డులో గల లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్-హెచ్.పీ గ్యాస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఉచిత ఉజ్వల పథకం అనే కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వంశీకృష్ణారెడ్డితో పాటు లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు ప్రొప్రైటర్ గోవింద చౌదరిలు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉచిత ఉజ్వల పథకానికి 500 మంది దాకా దరఖాస్తు చేసుకోగా మొదటి దఫాగా 100 మందికి గ్యాస్ కనెక్షన్లను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సిఎస్‌డి టి లక్ష్మీదేవి, అనంతసైన, కీర్తి చౌదరి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 04,నవంబర్ 2023

8న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

గోడ పత్రికలు విడుదల చేసిన విద్యార్థి యువజన సంఘాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో బంద్ కు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడుచిరంజీవి ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు భీమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్,ఐసా జిల్లా సహాయకార్యదర్శి రాజశేఖర్,ఎఐఎస్ఎఫ్ జిల్లా ,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నిర్వ కార్యవర్గ సభ్యుడు సుధాకర్, టిఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షుడు భరత్ , మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎక్కడా కూడా ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదన్నారు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీలు ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా,, మోసం చేశాడన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండో కుమ్మక్కై ప్రైవేటీకరణ చేయాలని ఆలోచించడం శోచనీయమన్నారు. మరోపక్క విభజన చట్టంలో హామీలలో రాయలసీమలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని ఇప్పటికే అనేకసార్లు శంకుస్థాపనలు చేశారే తప్ప ఆచరణలో ప్రారంభించి పూర్తి చేసింది లేదని తెలిపారు. రాయలసీమ జిల్లాలో డిగ్రీలు,పీజీలు పూర్తిచేసుకుని ఉద్యోగ అవకాశాలు లేక చెన్నైకు బెంగళూరుకు కేరళకు వలసలకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకు విద్యార్థి యువజన సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు జిల్లాలో ఉన్న కార్పొరేట్,ప్రైవేట్ ప్రభుత్వ విద్యాసంస్థల యాజమాన్యలు సహకరించి సంపూర్ణంగా బంద్ కు మద్దతు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులు హిరణ్య, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు బాధితుల కోసం ఐక్యం పోరాటం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో గుడిసెలు తొలగించిన పేదలందరికీ న్యాయం జరిగేంత వరకు ఐక్యంగా పోరాడుదామని అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పిలుపునిచ్చారు.కల్లూరు గ్రామంలో గుడిసెలు తొలగించిన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారంఉదయం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి సాకే శైలజానాథ్, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి సి. పెద్దన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, మైనార్టీ సెల్ నాయకులు జెఎం.బాషా,ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఎసి అధ్యక్షులు సాకే శ్రీహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు, పుల్లప్ప, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ తదితరులు హాజరయ్యారు. గతంలో కల్లూరు గ్రామంలో దాదాపుగా ఉన్న ఇళ్ల స్థలాలన్నీ లక్ష్మీ నరసింహస్వామి దేవుని మాన్యం భూములేనని...పలకుబడి ఉన్నవారందరూ ఇళ్లు నిర్మించు కోవడం,ఆక్రమించుకున్నారన్నారు.వాళ్లను పట్టించుకో కుండా పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడం దారుణమన్నారు. వెళ్లిన సిపిఎం నాయకు లపై సిఐ నరేంద్రరెడ్డి చేయిచేసుకోవడం హేయమైన చర్య అన్నారు. కల్లూరులో బాధిత పేదలందరికీ గుడిసెలు తొలగించిన స్థలంలోనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇందులో భాగంగా నేడు కలెక్టర్, ఎస్పీలను కలిసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు ఆదినారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు ప్రకాష్, గుడిసెలు కోల్పోయిన బాధితులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వైయస్సార్ కంటి వెలుగు చికిత్స

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ .బి. దేవి కృష్ణమ రెడ్డి పల్లి గ్రామము. కురుగుంట ప్రాథమిక ఆరోగ్య నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్స్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగయినా వైద్యం అందించాలని. వైద్య సిబ్బందికి సూచనలు యివ్వడం జరిగింది. శిబిరంలో చేయగలిగిన వైద్య పరీక్షలు అన్నిటిని చేయాలనీ తెలిపారు .ప్రజల దగ్గరకి వైద్య సేవలు తీసుకోని పోయి వైద్యం అందించడమే ప్రభుత్వ దేయమని కావున ప్రతి వైద్య ఉద్యోగి చిత్తశుద్ధితో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డి యం హెచ్ ఓ తో పాటు సంబంధిత డాక్టర్ ఇతర డాక్టర్స్ ,పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో ఈ రోజు జరిగిన 05 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఈ రోజు2657మంది వైద్య సేవలు తీసుకోగా 472మంది ని వై ఎస్ ఆర్ కంటి వెలుగు క్రింద వైద్యం తీసుకొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం క్రింద 14 మందిని మెరుగయినా వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు పంపడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. డా ఈ బి దేవి తెలిపారు.

సమ్మర్ స్టోరేజ్ నీటి పంపింగ్ హౌస్ పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ పట్టణ శివారులోని రాయదుర్గం పట్టణం ప్రజల తాగునీటి దాహార్తిని తీరుస్తున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తాగునీ టి పథకంను ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి శుక్రవా రం పరిశీలించారు. సంబంధి చిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు నవంబర్లో హెచ్ ఎల్ సి కాలువ ద్వారా సరఫరా అవుతున్న నీరు బంద్ అవుతున్న తరుణంలో నీటి కొరత ఏర్పడకుండా అందుకు తగిన చర్యలు మరియు నీటి నిల్వ, పంపింగ్ వంటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వెంటనే జరగాల్సిన పనులు గురించి మునిసిపాలిటీ కమిషనర్,అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోపురాజుపల్లి లో పెద్దన్న ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - పుట్లూరు : మండల పరిధిలోని గోపురాజుపల్లి గ్రామంలోని బూసి పెద్దన్న కూలికి పోయిన సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి వెళ్ళి 2 తులాల బంగారు, వెండి గొలుసులు మరియు 31,100 డబ్బులు, మొత్తం 1,34, 000 విలువ చేసే సొత్తును దొంగలిచ్చినట్లు గ్రామస్తులు తెలియ జేశారు. దొంగతనం జరగడంతో గ్రామంలోని చుట్టుపక్కల ఇండ్లలో వాళు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి ఆచూకీ తెలపండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : దళిత ఐక్య సంఘాల ఆధ్వర్యంలో అనంతపురంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి గిల్డ్ ఆఫ్ సర్వీస్ హాస్టల్ వరకు ర్యాలీతో వెళ్లి నిరసన తెలిపారు. గత నెల గిల్డ్ సర్వీస్ హాస్టల్ లో ఉంటూ కెఎస్ఆర్ స్కూల్ లోచదువుచున్న 9 వ తరగతి విద్యార్థి అదృశ్యం అయ్యి దాదాపు 20 రోజులు అవుతున్న కనిషం ఆ విద్యార్థి ఆచూకీ తెలియకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి ఆవిద్యార్థి ఆచూకీ కనుకొని కారుకులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణ స్వామి,ఎస్సి ఎస్టి ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యం శాంతకు మార్,జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, మల్లికార్జున, ప్రభుకుమార్, చంద్రశేఖర్, మల్లికార్జున, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీ ఎల్ ఓ లతో సమావేశం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ బాలమ్మ బీ ఎల్ ఓలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బాలమ్మ మట్లాడుతూ ప్రతి బీఎల్ఓ పరిధిలోని గ్రామాల్లో ఓటరు నమోదు, వున్న వాటిలో మార్పులు,చేర్పులు ఎటువంటి తప్పులకు తావు లేకుండా తయారు చేయాలన్నారు.అదేవిదంగా రెండురోజులపాటు మార్పులు, చేర్పులు లకు స్పేసియల్ డ్రైవ్ ఎర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ రెండు రోజులు 18 సంవత్సరాలు నిండినవారు కొత్త గా నమోదు చేసుకోవచ్చని, ఇంకా ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నవి సరిచూసుకోనుటకు ఈ కార్యక్రమం ఉపయోగించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూతు లెవెల్ ఆఫీసర్స్,తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం: పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారుడు ఆలూరు సాంబ శివారెడ్డి అని పేర్కొన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం పి. కొత్తపల్లి గ్రామంలో 24 మంది పేదలకు వైయస్సార్ జగనన్న ఇళ్ల పట్టాలును ఆలూరు సాంబశివారెడ్డి పంపిణీ చేశారు. మహిళల పేరిట నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేయటం తో మహిళా సాధికారితకు ప్రభుత్వం పట్టం కట్టిందన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలతో పాటు ఇంటి పట్టాలు వారి పేరు మీదనే అందజేస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వం మహిళలను ఆర్థికాభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, అట్టలు అందజేత

విశాలాంధ్ర-ఓడిసీ రూరల్: శుక్రవారం మండలంలోని కొండకమర్ల ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఖిద్మత్ ఏ ఖల్ ట్రస్ట్ (సమస్త జీవరాసులు)ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 33 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, అట్టలు, పెన్నులు తదితర వస్తువులు అందించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఉన్నతస్థాయికి వెళ్లి భవిషత్తులో మీరు కూడా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు షాకీర్,షామీర్, అలీ అహ్మద్,శ్రావణ్, షమీముల్లా ప్రదీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

- బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దండి
- బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-కూడేరు: బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి గారి ఆదేశాల మేరకు,జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కూడేరు కేజీబీవీ నందు బాల్య వివాహాలు జర క్కుండా, బాలవివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఇంచార్జ్ డి సి పి ఓ పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్స్, టెంపుల్స్ ముందు బాల్యవివాహాల నిషేధం పై హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయించాలని ప్రతి సచివాలయ పరిధి లో బాల్యవివాహాలపై మరియు మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, జీవో ఎంఎస్ నెంబర్ 31,39 కచ్చితంగా అమలు ఇంచార్జ్ డిసిపిఓ వెంకటేశ్వరి మాట్లాడుతూ మన జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామానాయుడు, సూపర్వైజర్లు రాజేశ్వరి, ఝాన్సీ మరియు మహిళా పోలీసులు, అంగన్వాడి వర్కర్లు, పాల్గొన్నారు.

టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని,వచ్చే ఎన్నికలలో టీడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దా మని అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. నగరంలోని 8వ డివిజన్ రాణి నగర్ లో భవిష్యత్తుకు గ్యారెంటీ- ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ అంశాలను వివరించారు. ప్రతి యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు ప్రతిరోజు మూడు గంటల సమయం వెచ్చించి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మారుతి కుమార్ గౌడ్, ఆదినారాయణ, దేవల్ల మురళి, బంగి నాగ, గుర్రం నాగభూషణ, గోపాల్ గౌడ్, బోయపాటి బాలప్ప,

నేడే ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలో ఈ నెల 4వ తేదీ శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దినకుంట షబ్బీర్ మండల ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం గుడిబండ మండల కేంద్రంలోని జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని కంటి ఆపరేషన్లు అవసరమైన వారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ రెండు ఫోటోలతో తెచ్చుకుని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే అదే రోజు బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగాఆపరేషన్లు చేయిస్తామని,కళ్ళజోళ్ళుఉచితంగా అందజేస్తామని ఈఅవకాశాన్ని మండలప్రజలు సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.

ముఖ్యమంత్రి సభ విజయవంతం పై నేడు సమావేశం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 7న శ్రీ సత్య సాయి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రాజు నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభ విజయవంతానికి జనసమీకరణ, అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు చెప్పారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు అత్యవసర సమావేశాన్ని జరుపుతున్నట్లు వారు చెప్పారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నేతలు ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలని వారు కోరారు.

విశ్రాంతి ఉద్యోగుల సహకారంతో కళాశాలలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

గతంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు సంబంధించి గ్రిల్ మరియు విద్యుత్ సౌకర్యాన్ని విశ్రాంతి కస్టమ్స్ అధికారి పచ్చి వెంకట స్వామి, ఆయన సతీమణి లక్ష్మీకాంతమ్మ, విశ్రాంతి పోస్టుమాస్టర్ శ్రీకృష్ణమోహన్ తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయించారు. వాటిని శుక్రవారం కళాశాలలో దాతల చేతుల మీదుగా ప్రారంభించారు.సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ 1973 -75 కళాశాలలో పూర్వపు విద్యార్థులు మరియు విశ్రాంతి ఉద్యోగులు కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. వీరిని ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకొని చదువుకున్న కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలను అందించాలన్నారు. అనంతరం దాతలను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, కళాశాల బోధన సిబ్బంది ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, హమీద్, జయ ప్రకాష్, ఖాదర్, బాలికల కళాశాల బోధన సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని కొర్రకోడులో పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఇంటి ముందర పరిసర ప్రాంతాల్లో నీరు నిలవ లేకుండా జాగ్రత్త పడాలన్నారు. నీటి నిల్వ ద్వారా దోమల పెరిగి రోగాలు అభివృద్ధి చెందుతాయని వారు పేర్కొన్నారు నీటి నిలువ లేకుండా చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలి
- మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి, ఎంపీపీ

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు తరచూ గైర్హాజరు అవుతూ ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని జెడ్పిటిసి పాలే జయరాం నాయక్ మరియు ఎంపీపీ ప్రమీల ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరు కావడం గమనించిన జడ్పిటిసి పాలే జయరాం నాయక్ ఎంపీడీవో రఘునాథ్ గుప్తాతో గత సమావేశంలో పలు సమస్యలపై పరిష్కరించాలని తీర్మానం చేయడం జరిగిందని, సభ దృష్టికి కొంతమంది సభ్యులు తీసుకువచ్చారని, అయినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పాటు ఆ శాఖల అధికారులు గైర్హాజరు కావడం ఎంతవరకు సమంజసం అని ప్రజల నుండి వ్యతిరేకత రాదా అంటూ ప్రశ్నించారు, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సభ నుండి నిస్సహాయతతో వెళ్లిపోయారు, అంతలోనే ఎంపీపీ భర్త మూర్తి మళ్లీ పిలుచుకొని వచ్చారు, అయితే వ్యవసాయ శాఖలో సక్రమంగా రైతులకు అందాల్సిన పనిముట్లు అందడం లేదని వ్యవసాయ శాఖ అధికారి ఎక్కడ ఉంటారో తెలియడం లేదని సభ్యులు ఫిర్యాదు చేశారు, అయితే తాను రైతులందరికీ అందుబాటులో ఉంటున్నానని రైతు భరోసా కేంద్రాలు తిరగాల్సిన అవసరం ఉందని ఏపీ ఎంఐపి అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించాలని సభ్యులకు సమాధానం ఇచ్చారు, అదేవిధంగా కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడం పట్ల వెంటనే కలెక్టర్ కు ఫిర్యాదు పంపాలని తెలిపారు, అనంతరం ఇతర శాఖల అధికారులు చేస్తున్న అభివృద్ధి పనులు నివేదికను సభ్యులకు తెలియజేశారు, సమావేశంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, తాసిల్దార్ రంగనాయకులు, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ముజమిల్, ట్రాన్స్కో ఇంజనీరు శ్రీనివాసులు, మండల అగ్రి చేర్మెన్ పోతుల రామకృష్ణారెడ్డి, మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ బూధిలి వేణుగోపాల్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, ఏపీవో వరప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రజిత, నాగరాణి తో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు,పాల్గొన్నారు.

సామాజిక యాత్ర కాదు... జగన్ భజన యాత్ర

విశాలాంధ్ర-కదిరి: వైకాపా చేపట్టిన సామాజిక యాత్ర కాదు భజన యాత్రని జిల్లా టీడిపి అధికార వల్లెపు సోమశేఖర్ ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన చివరికి గెలిచేది న్యాయమే అని ఇది గుర్తుంచుకుంటే మంచిదని హితువు పలికారు. రాష్ట్రంలో వైకాపాకు అనుబంధంగా కొంతమంది అధికారులు పనిచేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.

టీడీపీ ఎన్నికల హామీపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని, శెట్టిపల్లి గ్రామంలో శుక్రవారంబాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలసి ప్రారంభించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000రూపాయలు,ఆడబిడ్డనిధి క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ లు ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

విశాలాంధ్ర-అమడగూరు: ఎన్నికల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం తాహసిల్దార్ వెంకటరెడ్డి26 మందితో బూత్ లెవెల్ ఆఫీసర్లకు సమావేశాన్ని నిర్వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ 4, 5 వ తేదిలలో శనివారం, ఆదివారం రోజులలో స్పెషల్ క్యాంప్ నిర్వహించాలని, ప్రతి ఒక బూత్ లెవల్ అధికారి స్పెషల్ క్యాంప్ రోజులలో వారి పోలింగ్ కెంద్రాల పరిది లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వుండి వారి వారి విధులను పోలింగ్ కెంద్రం ఓటర్ లిస్ట్ లో పేరు లేని వారిని గుర్తించి, వారికి ఫారం-6 ద్వారా కొత్త ఓటు కల్పించడం, 18-19 వయస్సు గల వారికి ఫారం-6 ద్వారా ఓటు కల్పించాలని, ఓటర్ లిస్ట్ లో మరణించిన వారిని, ఊరు వదిలి వెళ్ళిన వారిని, రెండు ఓట్లు కలిగిన వారిని గుర్తించి ఫారం-7 ద్వారా ఓటర్ లిస్ట్ లో తొలగించుటకు సిఫారసు చేయవలెనని, ఓటరు కార్డు లో ఏమైనా తప్పులు ఉంటే వారికి ఫారం-8 ద్వారా సరిదిద్దవలెనని, ఎవరన్న ఓటర్ కార్డు కి ఆధార్ లింక్ చేసుకొని వారిని గుర్తించి వారికి ఫారం-6బి ద్వారా ఓటర్ కార్డు కి ఆధార్ లింక్ చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య ,నందిని, రెవెన్యూ అధికారులు 26 మంది బూత్ లెవెల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

రాగి పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - గుడిబండ : గుడిబండ మండల పరిధిలోని మోరుబా గిలు,మండలపల్లి గ్రామ పంచాయతీలలోని రైతు భరోసా కేంద్రాల్లో రాగిపంట కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ చేతన్ సబ్ కలెక్టర్ కార్తిక్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పండించిన రాగి పంటను ప్రభుత్వం మద్దతు ధర 3846 రూపాయలతో చెల్లించి కొనుగోలు చేస్తోందని ఈ అవకాశాన్ని రాగి పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎడిఏ కృష్ణ మీనన్, వ్యవసాయ అధికారి వీరనరేష్, ఎంపిడిఓ రామారావు, తహశీల్దారు నాగభూషణం,ఎడిసిసి సిఈఓ రాజన్న, సర్పంచ్ తిప్పేస్వామి, రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి రమేష్, రైతు భరోసా అసిస్టెంట్ నరసింహమూర్తి, యంజరప్ప, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు పంచాయతీ సంజీవరాయణపల్లి లో శుక్రవారం భవిష్యత్తు గ్యారెంటీ, బాబు షూరిటీ, కార్యక్రమం టిడిపి పార్టీ నాయకులు ఆంజనేయులు నందీశప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి మహాశక్తి యువగళం,అన్నాదాత, బీసీలకురక్షణచట్టం,ఇంటింటికి సురక్షిత మంచినీరు,పూర్ టూ రిచ్,ఈ పథకాల ద్వారా వివరించి ప్రతి ఓటర్ కి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమ లో పాల్గొన్న 20 వ యూనిట్ 248 బూత్ ఇంచార్జ్ రాజశేఖర్ ,ఆంజనేయులు, చంద్రరెడ్డి , ఎన్‌బికే మూర్తి,ఆదినారాయణ ,వెంకటరమణ గంగాధర, శివ, శీనా, శ్రీనివాసురెడ్డి ,గంగప్ప, శంకరప్ప, లక్ష్మీనారాయణ, బ్రాహ్మానందరెడ్డి, ఆటో రామాంజి, రఫీక్, నాగప్ప, తదితరులు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-లేపాక్షి: మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పల్లవి, పావని, శ్రీలత అరవింద్ లు రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్ రామాంజినేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా అండర్-17 ఫుట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ ఎంపిక అక్టోబర్ 30వ తేదిన అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానం లో నిర్వహించడం జరిగింది. అయితే 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్సు పోటీలు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో ఈనెల 4వ తేది నుండి 6వ తేది వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ అశ్వత్థనారాయణ, జేకే ప్రభాకర్, పాఠశాల కమిటీ అధ్యక్షులు మంజునాథ్. విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఆర్‌బికె కేంద్రాల్లోనే రాగులు విక్రయించండి

విశాలాంధ్ర - అగళి : రైతులు పండించిన రాగులను వారి ఆర్బికే కేంద్రాల్లో నే క్వింటాలు రూ.3846 ధరతో విక్రయించుకోవాలని జిల్లా కోపరేటివ్ అధికారి కృష్ణా నాయక్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని పి.బ్యాడిగేరా రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రాగులు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. సింగల్ విండో కార్యాలయాన్ని పరిశీలించారు. రైతులు పండించిన రాగులను సింగల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో విక్రయించడం జరుగుతుందన్నారు. కావున రైతులు పండించిన రాగులను ఇతర ప్రాంతాల మార్కెట్ లకు తరలించకుండా స్థానికంగా రైతుభరోసా కేంద్రాల్లో విక్రయించుకోవాలన్నారు. రైతుల నుంచి ప్రభుత్వం విక్రయించిన రాగులకు మరుసటి రోజే రైతు ఖాతాలోకి నగదు జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి సి ఓ వెంట సీఈవో భోజన్న మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని వైకాపా ప్రభుత్వం

విశాలాంధ్ర-కదిరి: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి వైకాపా ప్రభుత్వం ఓర్వలేని పాలన సాగిస్తుందని టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో 15వ వార్డు నిజాం వలీ కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు లో ప్రతి ఇంటి తలుపు తట్టి మినీ మేనిఫెస్టో పొందుపరిచిన అంశాలను ప్రజలకు వివరిస్తూ బాబుతో నేను కరపత్రాలను పంచి పెట్టారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ అరెస్ట్ పై వైసిపి ప్రభుత్వం చేస్తున్న కక్ష పూరిత రాజకీయాల గురించి ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న నిబంధనలు, ఆరోపణలతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పోయారన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని కోరారు.పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ 15% వార్డ్ ఇంచార్జ్ హైదర్ వలి, పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు షేక్ బాబజాన్, 24వ వార్డు కౌన్సర్ ఆల్ఫా ముస్తఫా,మాజీ మహిళ కమిషన్ సభ్యురాలు పర్వీన్ బాను,గంగా రత్నమ్మ,ప్రేమలత, కుమారి,సుశీల, తెలుగుయువత పట్టణ అధ్యక్షులు కాటం మనోజ్ ,ఇసాక్, పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న 32 మండలాలకు గాను 21 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని, మిగిలిన 11 మండలాలను 11 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కొండయ్యకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ వర్ష భావం తక్కువ ఉండడం వలన పంటలు పండకపోవడంతో వలసలు వలసలు పోతున్నారు. కరువు మండలాలలో తగిన నివారణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని వలసల నివారణకు ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. పాడి పశువులకు గ్రాసం కేంద్రాలు ఏర్పాటు చేయాలి ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన పంటలకు 50వేల రూపాయి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ బాషా, బీసీ జిల్లా ఉపాధ్యక్షుడు, దయ్యాల ఉమాపతి యాదవ్, పీటల రమణ, అంజి నాయుడు, పాల్గొన్నారు.